IndusInd Bank

# ఇండస్ఇండ్ బ్యాంక్ డెబిట్ కార్డును ఉపయోగించడానికి నిబంధనలు

## నియమనిబంధనలు

**ముఖ్యమైన విషయం: ఇండస్ఇండ్ (బ్యాంక్) డెబిట్ కార్డును ఉపయోగించే ముందుగా ఈ డెబిట్ కార్డ్ నియమనిబంధనలను జాగ్రత్తగా చదవాలి. డెబిట్ కార్డును ఉపయోగించడం ద్వారా ఇక్కడ జాబితాగా ఇవ్వబడిన నియమనిబంధనలను షరతులు లేకుండా మీరు అంగీకరిస్తున్నారు మరియు మీరు వాటికి బద్ధులై ఉంటారు మరియు సంబంధిత రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) నిబంధనలను, ఆర్‌బిఐ ఎక్స్‌ఛేంజ్ కంట్రోల్ రెగ్యులేషన్, ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ 1999 (ఎఫ్ఇఎమ్ఎ) , చట్టం క్రింద విధించబడిన నియమనిబంధనలను అన్నిటిని మరియు సమయసమయానికి సవరించినట్లుగా /పరివర్తన చేయబడినట్లుగా/ వర్తించే వాటిని మరియు మరే ఇతర సమయసమయానికి అమలు పరచబడే చట్టం వీటన్నిటికి అనువర్తన చేస్తున్నట్లుగా నిర్ధారించుకునే బాధ్యతను మీరు అంగీకరిస్తున్నారు.బ్యాంకుతో ఉన్న మీ సేవింగ్స్ బ్యాంక్ ఖాతా/ కరెంట్ ఖాతా వ్యవహారించే విషయంలో నియమనిబంధనలకు నిబద్ధులై ఉండడం మీరు కొనసాగిస్తారు.**

**నిర్వచనాలు :**

**"కార్డ్"** లేదా **"డెబిట్ కార్డ్"** అంటే ఒక కార్డుహోల్డరుకు ఇండస్ఇండ్ బ్యాంక్ ద్వారా జారీచేయబడిన ఇండస్ఇండ్ బ్యాంక్ మాస్టర్ కార్డ్/ వీసా /రుపే డెబిట్ కార్డ్

**"కార్డుహోల్డరు"** అంటే ఇండస్ఇండ్ బ్యాంక్ జారీచేయబడిన ఇండస్ఇండ్ బ్యాంక్ ఖాతాదారుడు

**"ఖాతా(లు)"** అంటే డెబిట్ కార్డ్ తో చెల్లే విధంగా వ్యవహరించడానికి అర్హత కలిగిన ఖాతా(లు)కు ఇండస్ఇండ్ బ్యాంక్ ద్వారా నియుక్తుడయిన కార్డుహోల్డరుని సేవింగ్స్‌లేదా కరెంట్ ఖాతాలు

**"ఎటిఎమ్"** అంటే ఆటోమేటెడ్ టెల్లర్ మిషన్. ఇది భారత్ లో లేదా విదేశాలలో ఉండవచ్చును, అది ఇండస్ఇండ్ బ్యాంక్ లేదా మరే ఇతర బ్యాంకు పంచుకోబడిన నెట్‌వర్క్, ఇక్కడ ఇతర విషయాలతో పాటుగా కార్డుహోల్డరు అతని డెబిట్ కార్డును ఇండస్ఇండ్ బ్యాంక్ తో ఉంచుకున్న తన ఖాతాలు(లు)లో అతని నిధులకు ప్రవేశసౌలభ్యం కలిగి ఉండడానికి అతని డెబిట్ కార్డును ఉపయోగించుకోవచ్చును.

**"పిన్"** అంటే పర్సనల్ ఐడెంటిఫికేషన్ నంబరు (ఎటిఎమ్‌ను ఉపయోగించడానికి అవసరం), దీనిని సమయసమయానికి కార్డుహోల్డరు కు ఇందసిండ్ బ్యాంక్ ద్వారా కేటాయించబడినది.

1. **డెబిట్ కార్డ్ అర్హత మరియు కార్డ్‌హోల్డర్‌తో సంబంధం**

   కార్డ్ జారీ మరియు వాడుక ఆర్‌బిఐ, ఎఫ్ఇఎమ్ఎ మరియు బ్యాంక్ ద్వారా సమయసమయానికి జారీచేసిన అమలులో ఉన్న నియమనిబంధనలకు లోబడి ఉంటుంది. బ్యాంక్ తన సేవింగ్స్ మరియు కరెంట్ ఖాతాదారులకు ఇంటర్నేషనల్ డెబిట్ కార్డ్ /చిప్ డెబిట్ కార్డ్ సదుపాయాన్ని అందజేస్తుంది (అనుమతించబడే వ్యవహారించే విధానానికి లోబడి). నో ఫ్రిల్స్ ఖాతాదారులకు డొమెస్టిక్ డెబిట్ కార్డులకు అర్హత కలిగి ఉంటారు. (నాన్-చిప్ వేరియెంట్). బ్యాంకు ద్వారా జారీచేయబడిన డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డ్ ఎంపికచేయబడిన మర్చెంట్ దుకాణాలు, ఆన్‌లైన్ షాపింగ్ మరియు చెల్లింపులు , యుటిలిటి బిల్స్ చెల్లింపు, ఎస్ఐపి ద్వారా పెట్టుబడి పెట్టడానికి లేదా నగదును తీసుకోవడానికి ఉపయోగించవచ్చును.

   పలు రకాల ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ /ఫిజికల్ ఛానెల్స్ ద్వారా ఖాతాదారుని అభ్యర్థనపైన మాత్రమే ఈ కార్డులు జారీచేయబడతాయి, ఈ ఛానెల్స్ సెల్ఫ్ లేదా మద్దతునిచ్చే మోడల్స్, ముఖాముఖి లేదా ఫోను ఆధారిత మోడల్స్ అవవచ్చును.

   బ్యాంకు మరియు కార్డ్‌హోల్డర్ మధ్య సంబంధం ఒప్పందం లాంటిది (కాంట్రాక్చుయల్) మరియు డెబిట్ కార్డులను అంగకరించడం/ ఉపయోగించడం, డెబిట్ కార్డుల ఉపయోగాన్ని అజమాయిషీ చేసే నియమనిబంధనలను అంగకరించినట్లుగా భావించబడుతుంది.

   ఖాతాదారునికి జారీచేయబడిన డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డ్ బ్యాంకు సంపత్తి మరియు ఈ క్రింది వాటికి హక్కును రిజర్వు చేసుకున్నది:

   - ఏ సమయంలోనైనా కార్డు నుండి కొత్త ప్రయోజనాలు చేర్చడానికి / ప్రస్తుతం ఉన్న కొన్ని ప్రయోజనాలు మినహాయించడానికి. ఖాతాదారుని ఖాతాలో సూచించిన చిరునామా/ నంబరు/ రిజిష్టరు చేయబడిన ఇ-మెయిల్ ద్వారా ఖాతాదారునికి తెలియజేయడానికి బ్యాంక్ ప్రయత్నిస్తుంది.
   - ఖాతాదారునికి ముందస్తుపు సూచన ఇచ్చి, ఆర్‌బిఐ మార్గదర్శక సూత్రాల కారణంగా, ఖాతాదారునికి కేటాయించిన కార్డును రద్దు చేయవచ్చును / నిలిపివేయవచ్చును
   - ఖాతాదారుని సమ్మతిని బట్టి, ఖాతాదారునికి, రిపోర్టు చేయబడిన ఏదైనా దొంగిలించబడిన /పోగొట్టుకున్న కార్డుకు స్థానంలో రీప్లేస్‌మెంట్ కార్డును అందజేయవచ్చును. అలాంటి రీప్లేస్‌మెంట్ కార్డ్‌కు ఛార్జీల షెడ్యూలు క్రింద సూచించబడిన ఛార్జీలు విధించబడతాయి.

   డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డ్ క్యాటగిరి మరియు ఫీజు కార్డు లింకు చేయబడిన ఖాతా రకంపైన అజమాయిషీ చేయబడుతుంది మరియు బ్యాంక్ ఏకైక విచక్షణతో మార్పునకు లోబడి ఉంటుంది. విశేషతలు మరియు ప్రయోజనాలు కార్డు రకం మరియు ఖాతా నిర్వహణ ద్వారా అజాయిషీ చేయబడుతుంది. బ్యాంక్ వెబ్‌సైటును ఖాతాదారుడు సందర్శించవలసి ఉంటుంది లేదా వర్తించే ఇతర వర్తమానాల విధానాల ద్వారా, డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డ్ రకం, దాని విశేషతలు, ప్రయోజనాలు మరియు అర్హతా ప్రమాణాలను తెలుసుకోవడానికి బ్రాంచి, సంప్రదించగల నంబరు మరియు కార్డ్ లేఖలతో సహా కాని వీటికే పరిమితం కాకుండా, బ్యాంకును సంప్రదించవలసి ఉంటుంది.

2. **ఉపయోగించడానికి నియమాలు**

   **ఎ) లావాదేవీల అర్హత మరియు పరిమితులు**

   భారత దేశంలోనూ (జాతీయ మరియు అంతర్జాతీయ కార్డులు) మరియు విదేశాలలోను (కేవలం అంతర్జాతీయ కార్డులు) ఉపయోగించడానికి కార్డు చెల్లుతుంది. భారత్, నేపాల్ మరియు భూటాన్‌లో విదేశీ మారక లావాదేవీకి కార్డు చెల్లదు. భారత్‌లో / విదేశంలో ఎటిఎమ్ లేదా మరే ఇతర వీసా/ వీసా ఎలెక్ట్రాన్/ వీసా ఫ్లాగ్ మర్చెంట్ దుకాణం దేనివద్దనైనా కార్డు అంగకరించబడుతుంది. మర్చెంట్ పిఒఎస్ వద్ద లావాదేవి ఏదైనా కార్డు పిన్ ఉపయోగించి కార్డ్‌హోల్డర్ అధీకృతం చేయవలసిన అవసరం ఉంటుంది మరియు ఒకసారి పిఒఎస్ ద్వారా స్లిప్ ఉత్పాదితం చేయబడితే లావాదేవీ పూర్తయినట్లుగా భావించబడుతుంది. మర్చెంట్ దుకాణం వద్ద పిఒఎస్ టెర్మినల్ వద్ద ఉత్పాదితం చేయబడిన సేల్ స్లిప్ పైన ఖాతాదారుడు సంతకం చేయవలసిన అవసరం ఉంటుంది. మర్చెంట్ దుకాణం ద్వారా అందజేయబడిన సరుకుల / సేవలతో ఏదైనా సమస్య తలెత్తితే(లోపాలు, డెలివరీలో ఆలస్యం, నాసిరకం నాణ్యతకు పరిమితం కాదు) బ్యాంక్ ఉత్తరదాయిత్వం వహించదు మరియు అలాంటి వివాదం మర్చెంట్ మరియు ఖాతాదారుని మధ్య పరిష్కరించుకోవాల్సి ఉంటుంది.

   కార్డు ద్వారా రోజుకు లావాదేవీ చేయగల కనీస / గరిష్ఠ డబ్బును పరిమితం చేయడానికి బ్యాంకు హక్కును రిజర్వు చేసుకున్నది, మరియు అలాంటి పరిమితులు ఖాతాలో నిల్వ(బ్యాలెన్స్) లభ్యమవడానికి లోబడి ఉంటుంది. అలాగే, ఎటిఎమ్‌లు అన్నిటి వద్ద కనీస / గరిష్ఠ లావాదేవి పరిమితులు వర్తిస్తాయి మరియు విభిన్న బ్యాంకుల నెట్‌వర్క్‌లకు చెందిన ఎటిఎమ్‌ల మధ్య, దేశానికి ఇంకొక దేశానికి మరియు ఒక సమయం నుండి మరొక సమయానికి వేరేగా ఉండవచ్చును . విభిన్న ఎటిఎమ్‌లు / నెట్‌వర్క్‌లు ద్వారా చేసిన లావాదేవీలకు ఈ పరిమితులు ఏకరీతిగా లేకపోవడం కారణంగా ఖాతాదారుడు భరించిన ఏదైనా నష్టం లేదా అసౌకర్యానికి బ్యాంకు బాధ్యత వహించదు.

ఖాతాదారునికి ఖాతా రకం మరియు వారికి అందజేయబడిన డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డ్ కొరకు అధీకృతం చేయబడిన జాబితా క్రిందకు రాని లావాదేవి దేనినైనా లేదా కార్డుకు వర్తించే పరిమితుల విషయంలో ఉల్లంఘిస్తే లావాదేవి దేనినైనా నిరాకరించే హక్కును బ్యాంకు రిజర్వు చేసుకున్నది. ఇంటర్నేషనల్ డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డ్ ఎఫ్ఇఎమ్ఎ నియమాలు, 1999 ద్వారా అజమాయిషీ చేయబడిన అనుమతించబడిన కరెంట్ ఖాతా లావాదేవీకి మాత్రమే ఉపయోగించాలి , అదనంగా సమయసమయానికి ఆర్‌బిఐ లేదా భారతదేశ ప్రభుత్వం నిర్ధారించిన ఏదైనా నియమాలకు కూడా అలాంటి లావాదేవి అనువర్తన చేయవలసి ఉంటుంది మరియు పైన నియమాలు / నిబంధనలకు అనువర్తన చేయకపోవడం కారణంగా తలెత్తే జరిమానా / చర్య దేనికైనా ఖాతాదారుడు బాధ్యతవహిస్తారు.

దేశీయ వ్యక్తుల కొరకు లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) క్రింద ఎల్ఆర్ఎస్ క్రింద ప్రతి డబ్బులు పంపే (రెమిటెన్స్) లావాదేవీకి పర్మనెంట్ అకౌంట్ నంబరు (పాన్) అందజేయడం నిర్భంధం (మేండెటరి), దీనిలో విఫలమయితే, డెబిట్ కార్డు పైన అంతర్జాతీయ లావాదేవి సదుపాయాన్ని బ్యాంకు నిలిపివేస్తుంది.

అనుమతించబడిన పరిమితులు మించి ఎటిఎమ్ / పిఒఎస్ సదుపాయాన్ని మరియు / లేదా భారత్‌లో వర్తించినట్లుగా నియమాలు మరియు నిబంధనలను వ్యతిరేకంగా లేదా ఉల్లంఘించి చేసిన వాడుక దేనినైనా మరియు / లేదా కార్డు బహుశ ఉపయోగించబడే దేశంలో వర్తించే లాగా వాడడం ఖాతాదారుని ఏకైక రిస్క్, ఉత్తరదాయిత్వంతో మరియు బాధ్యత తో ఉపయోగించబడవచ్చును మరియు అలాంటి చర్య లేదా తప్పు, ఒప్పు, చర్య , తెలిసో లేదా తెలియకో చేయబడిన దానికి బ్యాంకును బాధ్యులను చేయకూడదు.

బ్యాంకుతో ఉన్న ఖాతాలో తగినంత నిల్వ అందుబాటులో ఎల్లవేళలా ఉన్నదని నిర్ధారించుకోవడం ఖాతాదారుని బాధ్యత , ప్రత్యేకించి ఎటిఎమ్ నుండి నగదును తీసుకునే ముందుగా, డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డ్ ద్వారా మర్చెంట్ పిఒఎస్ వద్ద లేదా ఆన్‌లైనులో లేదా మరే ఇతర అందుబాటులో ఉన్న లావాదేవి ద్వారా డబ్బుని తీసకుంటున్నప్పుడు. తగినంత నిల్వ లేని కారణంగా ఖాతాదారుడు చేసిన లావాదేవీ దేనినైనా బ్యాంక్ అంగీకరించకపోతే, బ్యాంక్ బాధ్యత వహించదు.

ఖాతాదారులను గుర్తించడం మరియు పలు నాన్–పర్సనల్ ఛానెల్స్‌పైన ఖాతాదారును అధీకృతం చేయడానికి కూడా డెబిట్ కార్డును ఉపయోగించుకోవచ్చును, ఇవి ఎటిఎమ్‌లు, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఛాట్‌బాట్, శబ్దం ఆధారిత ఛానెల్ , ఐవిఆర్ మరియు ఇతర నాన్–బ్రాంచి (ఎన్‌బిడి) ఛానెళ్ళు, ఒటిపి(వన్ టైమ్ పాస్‌వర్డ్) కొరకు రిజిష్టరు చేసుకోవడానికి, నెట్‌బ్యాంకింగ్ పైన రిజిష్ట్రేషన్ అలాంటి కొన్ని నిర్వాహకతలు.

## బి) పంపిణీచేయబడేవి

ఖాతాదారునికి డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డ్‌ను మరియు పిన్‌ను విడివిడి కొరియర్ల ద్వారా (లేదా మరే ఇతర విధానంలో డెలివరి) బ్యాంకు పంపుతుంది. అందుకున్న కొరియర్ చిరిగిన / తెరవబడిన / మడతపడి ముక్కలయిన స్థితిలో లేదని ఖాతాదారుడు తప్పకుండా తనిఖీ చేసుకోవాలి. ఒకవేళ అందుకున్న కొరియర్ చిరిగిన / తెరవబడిన / మడతపడి ముక్కలయిన స్థితిలో ఉన్నట్లయితే, వెనువెంటనే ఖాతాదారుడు సమీప బ్రాంచిని సందర్శించడం ద్వారా / ఫోను బ్యాంకింగ్ ద్వారా బ్యాంకుకు తెలియజేయాలి.

డెబిట్ / ఎటిఎమ్ కార్డుల పాస్‌వర్డ్ వెలకమ్ కిట్ తో పాటుగా పంపబడవని మరియు మరొక మెయిలర్ ద్వారా ఖాతాదారుడు అందుకుంటారని ఖాతాదారులు గమనించాలి. డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డ్‌ను అందుకోగానే, పిఒఎస్ దుకాణాలలో తేలికగా గుర్తించడానికి వీలుగా దానిపై సంతకం చేయాలి. కార్డు వాడుక / కలిగి ఉండం వల్ల ఆర్థికపరంగా లేదా మరే ఇతర విధంగా ఏదైనా నష్టపోతే, అది ఖాతాదారుని బాధ్యత అని వారు గమనించాలి మరియు ఎలాంటి పరిస్థితులలోనూ బ్యాంకును దీనికి బాధ్యులను చేయకూడదు.

పంపిణీ చేయబడే వాటిని (ఉదా. ఎటిఎమ్/ డెబిట్ కార్డ్ /చిప్ డెబిట్ కార్డ్ /పిన్ మెయిలర్ ), ముఖ్యమైన ప్రకటనలు మరియు ఇతర వర్తించే విషయాలను బ్యాంకు రికార్డులలో ఉంచబడిన ఖాతాదారుని మెయిలింగ్ చిరునామా/ ఇమెయిల్/ మొబైల్ నంబరుకు బ్యాంకు పంపవచ్చును. అందువల్ల మెయిలింగ్ చిరునామా/ ఇమెయిల్/ మొబైల్ నంబరులో మార్పు ఏదైనా ఉంటే తక్షణం ఖాతాదారుడు బ్యాంకుకు తెలియజేయవలసిన అవసరం ఉంటుంది. ఖాతాదారుని ద్వారా మెయిలింగ్ చిరునామాలో మార్పును గురించి తెలియజేయకపోయినందువల్ల అలాంటి వస్తువులు నష్టపోయినా /దెబ్బతిన్నా/ విఫలమయినా /తప్పుగా డెలివరీ జరిగితే దాని కారణంగా ఖాతాదారునికి కలిగిన ఏదైనా నష్టం/ హాని/ అసౌకర్యానికి బ్యాంక్ ఉత్తరదాయిత్వం వహించదు.

## సి) కార్డు భద్రత

ఆర్‌బిఐ మేండేట్ ప్రకారం చిప్ ఉంచబడిన డెబిట్ కార్డులను బ్యాంక్ జారీచేస్తుంది. భద్రమైన విధానంలో సమాచారాన్ని నిల్వచేయడం మరియు ప్రాసెసింగ్ ద్వారా ఈ కార్డులు ఎక్కువ భద్రతను అందజూపుతాయి. నకలీ కార్డులను ఉత్పత్తి చేయడానికి కార్డును కాపీ చేయడం నుండి నిరోధించడంలో ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరింత ప్రభావం కలది.

మార్కెట్, క్రమబద్ధీకరణ మరియు బ్యాంకు సొంత వ్యాపార అత్యవసర పరిస్థితులకు అవసరమయినట్లుగా రెండవ అంశపు అధీకృతాన్ని ఉపయోగించడం ద్వారా లావాదేవీల కొరకు ఉపయోగించదగ్గ డెబిట్ కార్డు ఖాతాదారునికి జారీ చేయబడవచ్చును మరియు ఇది పిన్ , వన్ టైమ్ పాస్‌వర్డ్ లేదా క్రమబద్ధీకరణ పరిధిలో బ్యాంకు సరైనదని భావించిన మరే ఇతర భద్రమైన విధానంగా ఉండవచ్చును.

డెబిట్ కార్డ్ /చిప్ డెబిట్ కార్డ్ ద్వారా లావాదేవీ దేనినైనా ప్రారంభించే సమయంలో ఖాతాదారుని అధీకృతం కొరకు ఒక విధానంగా ఖాతాదారునికి పిన్ అందజేయబడుతుంది. విడి కవరులో ఖాతాదారునికి పిన్ పంపబడుతుంది మరియు ఇండస్‌ఇండ్ వైబ్‌సైట్, ఎటిఎమ్ ఉపయోగించి లేదా ఫోన్–బ్యాంకింగ్ ద్వారా ఖాతాదారుడు పిన్‌ను మార్చవచ్చును. ఇ–కామర్స్ లావాదేవీకి అధీకృతానికి వన్ టైన్ పాస్‌వర్డ్ (ఒటిపి) ఖాతాదారుని రిజిష్టరు చేయబడ్డ మొబైలు నంబరుకు పంపబడుతుంది.

పిన్స్ / ఒటిపిని జారీచేసేటప్పుడు బ్యాంకు ద్వారా తీసుకోబడే సంరక్షణ గురించి ఖాతాదారులకు తెలియజేయడానికి బ్యాంక్ వాగ్దానం చేస్తుంది. పిన్స్ / లేదా మరే ఇతర సంబంధిత డేటా కార్డ్‌హోల్డరు కాకుండా వేరే ఎవరితోనూ పంచుకోబడదని బ్యాంకు ధృవీకరిస్తుంది.

పిన్/ఒటిపి ఉపయోగించి అధీకృతం చేయబడిన లావాదేవీలు వేటినైనా చేబట్టడానికి బ్యాంకును ఖాతాదారుడు అధీకృతం చేస్తారు మరియు ఖాతాదారుని డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డుద్వారా పిన్ ఉపయోగించి మొదలుపెట్టబడిన లావాదేవీని అధీకృతం చేయడానికి బ్యాంకుకు ఉత్తరదాయిత్వం / బాధ్యత ఏది ఉండదు.

## డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డులను సురక్షితంగా అట్టేపెట్టుకోవడం

డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డు మరియు వాటి పరిచయ పత్రాలు(క్రెడెన్షియల్స్), పిన్, ఒటిపి, కార్డు సమాచారం మరియు లాగిన్ పరిచయం పత్రం, ఫోన్ బ్యాంకింగ్ వివరాలు, మరియు ఇతర అన్ని సదుపాయాలు బ్యాంకుతో కలిగి ఉన్న ఖాతాకు ఆర్థిక పరమైన లావాదేవీలను నిర్వహించడానికి ఉపకరణాలు. పైన పేర్కొనబడిన అన్నిటిని మరియు గోప్యతను మరియు భవిష్యత్తులో అందజేయబడే సేవల కొరకు ఇతర అన్ని పరిచయ పత్రాలను సురక్షితంగా అట్టేపెట్టడానికి ఖాతాదారుడు ఒక్కరే బాధ్యులు. ఎలాంటి పరిస్థితులలోనూ ఎవరకీ ఈ పరిచయ పత్రాలను ఖాతాదారుడు వెల్లడిచేయకూడదు.

పంపిణీ చేయబడే వస్తువులు ఖాతాదారునికి వెల్‌కమ్ కిట్‌తో పాటుగా పంపబడతాయి లేదా విడి మెయిలర్స్ ద్వారా వెల్‌కమ్ కిట్ పంపిన తరువాత పంపబడతాయి. కెవైసిలో భాగంగా తనిఖీ చేయబడిన మరియు బ్యాంకుతో రిజిష్టరు చేయబడిన ఖాతాదారుని వర్తమానం పంపే చిరునామాకు మాత్రమే పంపబడతాయని ఖాతాదారుడు గమనించాలి.

అత్యంత భద్రతను పొందుపచాలనే బ్యాంకు అప్రమత్తతో పాస్‌వర్డ్ /పిన్‌లను భౌతిక మెయిల్స్ ద్వారా క్లెయిము చేయడాన్ని బ్యాంకు ప్రోత్సహించదు. దీనికారణంగా, కొన్ని వ్యక్తిగత వివరాలను సమర్పించిన మీదట ఆన్‌లైన్ /ఎటిఎమ్ ద్వారా పిన్‌ను ఉత్పాదితం చేసుకునే అభిమతాన్ని ఖాతాదారులకు బ్యాంకు కలుగజేస్తున్నది. అయినప్పటికీ,

ఖాతాదారుడు కనుక భౌతిక ఇమెయిలర్స్ ద్వారా పిన్ మెయిలర్లను పంపమని కోరితే, దాని తరువాత తలెత్తే ఏదైనా మోసానికి /దుర్వినియోగానికి బ్యాంకు ఏవిధంగానూ బాధ్యత వహించదు. డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డు అందుకోగానే, పిఓఎస్ దుకాణాలలో తేలికగా గుర్తించడానికి వీలుగా దానిపై సంతకం చేయాలి. వెనువెంటనే ముందటి పాస్‌వర్డ్ / పిన్ లను తప్పకుండా మార్చుకోవాలి.

డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డు, పిన్ వివరాలు, ఒటిపి కేవలం కార్డ్‌హోల్డర్‌కు మాత్రమే తెలిసేలా ఖాతాదారుడు నిర్ధారించుకోవాలి మరియు కార్డ్‌హోల్డర్ ఎట్టి పరిస్థితులలోనూ ఎవరికీ వాటిని తెలియపరచకూడదు / వెల్లడి చేయకూడదు మరియు పిన్ / ఒటిపిని రహస్యంగా ఉంచుకోవడానికి జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంటుంది. ఖాతాను మూసివేయడం / కార్డును తిరిగి ఇవ్వడం ఏదైనా జరిగితే, డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డును నియుక్తులయిన బ్యాంక్ అధికారికి కాకుండా మరే ఇతర వ్యక్తికి ఇవ్వకూడదు మరియు బ్యాంక్ బ్రాంచి పరిసరాలలో మాత్రమే ఇలా చేయాలి.

డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డు, మరియు పిన్‌ను సురక్షితగా అట్టేపెట్టుకునేలా ఖాతాదారుడు నిర్ధారించుకోవాలి. ఎటిఎమ్/పిఓఎస్ లోనికి ఎంటర్ చేస్తున్నప్పుడు మరెవ్వరూ పిన్ ను చూడలేదని ఖాతాదారుడు నిర్ధారించుకోవాలి.

మార్గదర్శకత్వంతో పాటుగా కార్డును ఎల్లవేళలా సురక్షితంగా ఉంచుకునేలా ఖాతాదారుడు శ్రద్ధవహించాలి , పిన్ మరియు కార్డు విడిగా ఉంచుకోవాలి, దానితో డెబిట్ కార్డును ఉపయోగించి ఖాతాదారుని ఖాతాపై మోసానికి దారితీసేలా ఏవిషయంలోనూ రాజీ పడకూడదని నిర్ధారించుకోవచ్చును. పిన్‌ను గుర్తుపెట్టుకోవాలి మరియు పిన్ సూచించబడిన కాగితాన్ని అట్టేపెట్టుకోకూడదని కూడా ఖాతాదారుడికి సలహా ఇవ్వబడుతున్నది, దీనివల్ల ఖాతాదారుని ఖాతా సురక్షితంగా ఉందని వారు నిర్ధారించుకోవచ్చును.

కార్డును సురక్షితంగా అట్టేపెట్టడానికి సముచితమైన చర్యలు అన్నిటిని తీసుకోవలసిన బాధ్యత మరియు మూడవ పక్షానికి, అలాంటి రికార్డుకు నిజాయితీగా లేదా అక్రమంగా వారు పొందినట్లయితే, వారికి స్పష్టంగా అర్థమయ్యేలా లేదా మరో విధంగా చూసేలా ఏ రూపంలోనూ పిన్ లేదా కోడును రికార్డు చేయకుండా చూసే బాధ్యత కూడా ఖాతాదారునికి ఉన్నది.

## డి) లావాదేవీ గురించి తెలియపరచడం మరియు ఇతర వర్తమానాలు

క్రమబద్ధీకరణ మార్గదర్శకాల ప్రకారం డెబిట్ కార్డు ఉపయోగించి చేయబడిన లావాదేవీలను గురించి ఖాతాదారులకు ఎస్ఎమ్ఎస్ మరియు ఇమెయిల్ అలర్ట్స్ పంపబడతాయి. వాట్స్‌ఏప్ మరియు ఇతర డిజిటల్ ఛానెళ్ళ ద్వారా కూడా బ్యాంకు ఈ అలర్టులను పంపవచ్చును. దీనికి అదనంగా, డెబిట్ కార్డుకు సంబంధించిన ఇతర సూచనలు / వర్తమానాలు బ్యాంకు రికార్డులలో అందుబాటులో ఉన్న ఖాతాదారుని రిజిస్టరు చేయబడ్డ మొబైల్ నంబరు మరియు ఇమెయిల్ ఐడికి పంపవచ్చును. ఇమెయిల్ /ఐడి మొబైల్ నంబరు మార్పును ఖాతాదారుని ద్వారా తెలియజేయబడకపోయిన కారణంగా అలాంటి విషయాలు నష్టపోవడం / దెబ్బతినడం/ విఫలమవడం/ తప్పుగా డెలివరీ చేయబడిన కారణంగా ఖాతాదారునికి బహుశ కలిగే ఏదైనా నష్టం/ హాని /అసౌకర్యానికి బ్యాంకు బాధ్యత వహించదు.

డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డు పైన చేయబడిన లావాదేవీల చరిత్రను పొందడానికి ఫోను బ్యాంకింగ్ అభిమతాన్ని లేదా బ్యాంక్ యొక్క ఇంటర్నెట్/ మొబైల్ బ్యాంకింగ్‌ను ఖాతాదారుడు ఉపయోగించుకోవచ్చును. స్టేట్‌మెంటులో ఏవైనా తప్పులు/ అక్రమాలు గురించి 15 రోజుల లోపల రిపోర్టు చేయాలని కూడా ఖాతాదారుడు నిర్ధారించుకోవాల్సి ఉంటుంది. 15 రోజుల లోపల ఖాతాదారుని ద్వారా ప్రతిస్పందన ఏది కలుగకపోతే స్టేట్‌మెంట్ యదార్థంగా సరైనదిగా ఉన్నదని బ్యాంకు ఊహిస్తుంది.

## ఇ) కార్డును పోగొట్టుకోవడం /మోసం

ఈ క్రింది సంఘటనలు లాంటివి ఏవైనా జరిగితే బ్యాంకుకు తెలియజేయమని ఖాతాదారునికి సలహా ఇవ్వబడుతున్నది–

ఎ. కార్డును పోగొట్టుకోవడం లేదా దొంగిలించబడడం లేదా కార్డు డేటాను స్థూల పరిశీలన (స్కిమ్మింగ్) లేదా కాపీ చేసే విజ్ఞానం కలిగి ఉంటే

బి. ఖాతాదారుని ఖాతా పైన అనధీకృత లావాదేవీ గురించి తెలిసిఉండడం

అలాంటివి ఏవైనా సంఘటనలను రిపోర్టు చేయడానికి ఖాతాదారుడు వెనువెంటనే బ్యాంకుకు తెలియపరచవలసి ఉంటుంది ( ఫోన్ బ్యాంకింగ్/ సమీప బ్రాంచిని సందర్శించడం/ మరే ఇతర సక్రియాత్మకమైన వర్తమాన ఛానెల్ ద్వారా)

కార్డు సర్వీసింగుకు సంబంధించిన కారణాల కొరకు ఖాతాదారునికి ఈ క్రింది మార్గాలు అందుబాటులో ఉంటాయి:

i. బ్రాంచిలు – పోగొట్టుకున్న/ దొంగిలించబడ్డ కార్డును హాట్ లిస్టింగ్ చేయడానికి ఫిర్యాదు లేదా అభ్యర్థన సమర్పించడానికి బ్యాంక్ బ్రాంచి దేనిలోకైనా కార్డ్ హోల్డర్ వెళ్ళవచ్చును.

ii. సంప్రదించగల కేంద్రం – టోల్ ఫ్రీ మరియు టోల్ నంబర్లు రెండిటితో ఒక 24 x 7 కాల్ సెంటరును బ్యాంకు కలిగి ఉన్నది. పగలు లేదా రాత్రి ఎప్పుడైనా బ్యాంకును ఖాతాదారుడు సంప్రదించవచ్చును మరియు అక్కడ ఫిర్యాదు లేదా అభ్యర్థనను సమర్పించవచ్చును. పోగొట్టుకున్న/ దొంగిలించబడ్డ కార్డును హాట్ లిస్టింగ్ చేయడం కూడా ఇక్కడ వీలవుతుంది.

iii. ఇండస్‌నెట్/ ఇండస్ మొబైల్ – వారి డెబిట్ కార్డును బ్లాక్ చేయడానికి, రీప్లేస్‌మెంట్ కార్డుల కొరకు దరఖాస్తు పెట్టుకోవడానికి, లావాదేవీ పరిమితులను సంబాళించుకోవడం మొదలయిన వాటి కొరకు డిజిటల్ ఛానెళ్ళను ఖాతాదారుడు ఉపయోగించుకోవచ్చును.

iv. ఎస్ఎమ్ఎస్‌సర్వీస్ – డెబిట్ కార్డును బ్లాక్ చేయడానికి ఖాతాదారుడు ఎస్ఎమ్ఎస్ సేవలను వినియోగించుకోవచ్చును.

కార్డును ఎక్కడ పెట్టారో తెలుసుకోలేకపోవడం/ తప్పుడు చేతులలో కార్డు చేరడం/ ఖాతాదారుని ద్వారా దొంగిలించబడినదని/ పోగొట్టుకున్నాని ఖాతాదారుడు రిపోర్టు చేయకముందు దొంగిలించబడిన కార్డులను దురుపయోగం చేయడం కారణంగా తలెత్తిన మోసపూరితమైన లావాదేవీ కార్డు దురుపయోగం చేయడం ఏదైనా జరిగితే దానికి బ్యాంక్ బాధ్యత వహించదు.

పోగొట్టుకోవడం, దొంగిలించబడడం లేదా డెబిట్‌కార్డును స్వాధీనం చేసుకున్నారని ఖాతాదారుడు బ్యాంకుకు తెలియపరిస్తే బ్యాంక్ ద్వారా కొత్త కార్డు జారీచేయబడుతుంది (వర్తించినట్లుగా ఛార్జీలను విధించి) మరియు ఖాతాదారుని రిజిస్టరు చేయబడిన చిరునామాకు పంపబడుతుంది.

## ఎఫ్) రద్దుచేయడం

డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డును రద్దుచేయమని ఖాతాదారుడు కూడా బ్యాంకును లిఖితపూర్వకంగా అభ్యర్థించవచ్చును. బ్యాంకు ద్వారా ఖాతాదారుని రద్దు కొరకు చేసిన అభ్యర్థన అందుకునే సమయంలో డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డు పైన గడువు తీరిన బకాయిలు వేటినైనా పూర్తిగా చెల్లించవలసిన బాధ్యత ఖాతాదారునికి ఉంటుంది. ఖాతాదారుని ఖాతాలో అందుబాటులో ఉన్న ఏదైనా క్రెడిట్‌కు విరుద్ధంగా గడువు తీరిన బకాయిలు వేటినైనా సర్దుబాటు చేసే హక్కును బ్యాంకు రిజర్వు చేసుకుంటుంది.

డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డును తిరిగి ఇచ్చేసి/ రద్దు చేసి/ హాట్‌లిస్టింగ్ చేసిన మీదట మేగ్నెటిక్ స్ట్రిప్ మరియు చిప్ కు అడ్డంగా రెండు ముక్కలుగా కత్తిరించి ఖాతాదారుడు వాటిని ధ్వంసం చేయాలి.

ఖాతాను మూసివేసినట్లయితే, ఖాతాదారుడు బ్యాంకుకు ఎటిఎమ్/ డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డును తిరిగి ఇచ్చేయాలి. అలాంటి వస్తువులను ఖాతాదారుడు పోగొట్టుకున్నందువల్ల ఖాతాదారుడు పొందిన నష్టాలు వేటికైనా బ్యాంక్ బాధ్యత వహించదు.

కారణం దేనివల్లనైనా ఖాతాదారుడు అతని /ఆమె ఖాతాను ముగిస్తే కార్డు నిర్వీర్యం చేయబడుతుంది. వెనువెంటనే కార్డును ధ్వంసం చేయమని ఖాతాదారునికి తెలియజేయబడుతుంది.

జి) **చెల్లుబాటు**

ముగిసే నెలగా కార్డుపైన సూచించబడిన నెల చివరి పని దినం నాడు వరకూ కార్డు చెల్లుబాటు అవుతుంది. కార్డు పైన నిర్దిష్టంగా సూచించబడిన వ్యవధికి కార్డు చెల్లుబాటు అవుతుంది. బ్యాంకు తన ఏకైక విచక్షణ ప్రకారం ప్రస్తుతం ఉన్న కార్డు చెల్లుబాటు వ్యవధిని పొడిగించవచ్చును లేదా దాని బదులు కొత్తది ఇవ్వవచ్చును మరియు దీని కొరకు సమయసమయానికి తన ఏకైక విచక్షణ ప్రకారం బ్యాంకు నిర్ణయించినట్లుగా అలాంటి ఫీజులు మరియు ఛార్జీలను వసూలుచేయవచ్చును.

**హెచ్) విశేషతలు మరియు ఫీజులు**

- ఫీజు

  ఎటిఎమ్/ పిఓఎస్/ ఇతర ప్రదేశాలలో కార్డును ఉపయోగించడం వల్ల సర్వీసు ఛార్జి మరియు /లేదా లావాదేవి ఫీజు లేదా ప్రాసెసింగ్ మరియు /లేదా కన్‌వర్షన్ ఫీజు సంబంధిత ఖాతాపై విధించబడవచ్చును. కార్డుపైన చేసిన లావాదేవీలకు విధించబడిన ఏవైనా ఛార్జీలు/ ఫీజులు/ కన్‌వర్షన్ ఛార్జీలు సంబంధిత ఖాతాకు డెబిట్ చేయబడతాయి మరియు వాటిని చెల్లించడానికి ఖాతాదారుడు ఒక్కడే ఉత్తరదాయిత్వం వహించాలి మరియు బాధ్యత తీసుకోవాలి.

  డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డును జారీచేయడానికి / ఉపయోగించడానికి/ రీప్లేస్ చేయడానికి /హాట్ లిస్టింగ్ చేయడం మొదలయిన వాటికి ఫీజులు/ ఛార్జీలు వెబ్‌సైటు పైన సూచించబడిన ఛార్జీల షెడ్యూలు క్రింద తెలియపరచబడిన వివరాల ప్రకారం విధించబడతాయి.

- రివార్డ్స్ కార్యక్రమం

  బ్యాంకు డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డులను కలిగి ఉన్న ఖాతాదారుల కొరకు, ఇండస్ మని ఒక అద్వితీయమైన ఖాతాదారుని రివార్డు కార్యక్రమం. ఈ కార్యక్రమం క్రిందట , క్యాష్ బ్యాక్ ప్రయోజనాన్ని లేదా రివార్డు పాయింట్లను కూడగట్టుకునే సదుపాయాన్ని పొందవచ్చును, ఈ పాయింట్లను ఖాతాదారుని వద్ద ఉన్న డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డు రకాన్ని బట్టి రిడీమ్ చేసుకోవచ్చును.

  ఇండస్ మని కార్యక్రమం క్రింద ఖాతాదారుడు చేసిన లావాదేవీలు అన్నీ ప్రయోజనానికి అర్హమైనవి కావు. అర్హత ఉన్న లావాదేవీల జాబితాను ఖాతాదారుడు బ్యాంక్ వెబ్‌సైటు నుండి తనిఖీ చేసుకోవచ్చును లేదా ఫోను బ్యాంకింగ్‌ను ఉపయోగించి బ్యాంకును సంప్రదించి లేదా వ్యక్తిగతంగా బ్రాంచి దేనినైనా సందర్శించి లేదా మరే ఇతర వర్తమాన విధానం ద్వారా తెలుసుకోవచ్చును. ప్రత్యేకమైన ఖాతా రకానికి అవసరమయిన సగటు త్రైమాసిక నిల్వ ఖాతాలో ఉన్నట్లుగా ఖాతాదారుడు నిర్ధారించుకోవాలి, లేకపోతే ఇండస్ మని కార్యక్రమం క్రింద క్యాష్ బ్యాక్ రివార్డ్ పాయింట్లకు అర్హుడు కారు.

  ఇండస్ మని కార్యక్రమం క్రింది సంపాదించుకున్న రివార్డ్ పాయింట్లు బ్యాంక్ రివార్డ్ రిడమ్షన్ పాలసి ప్రకారం రిడీమ్ చేసుకోవచ్చును. రివార్డు పాయింట్లు సంఖ్య ఒక నిర్ధారిత సంఖ్య వచ్చిన తరువాతనే వాటిని ఖాతాదారులు రిడీమ్ చేసుకోవచ్చును.

  రివార్డు పాయింట్లను కూడగట్టడం / వాటిని రిడీమ్ చేసుకోవడం, క్యాష్ బ్యాక్ / క్యాష్ బ్యాక్ డబ్బు లేదా ఖాతాదారుని ఖాతాలో క్యాష్ బ్యాక్‌ను జమ చేసే సమయానికి సంబంధించి తలెత్తిన ఏదైనా వివాదం / లోపం విషయంలో బ్యాంక్ చివరి నిర్ణయం తీసుకుంటుంది మరియు ఖాతాదారుడు దీనికి కట్టుబడి ఉండాలి.

  రివార్డు కార్యక్రమం మరియు ఇతర ప్రోత్సాహకర చర్యలు సమయ నిబద్ధత కలిగి ఉంటాయి మరియు ఖాతాదారునికి ముందస్తు సమాచారం ఏది ఇవ్వకుండానే ఏ సమయంలోనైనా దానిని బ్యాంకు మానివేయవచ్చును.

- బీమా

  డెబిట్ కార్డ్ ఖాతాదారుని కొరకు అంతర్గతంగా రూపొందించబడిన బీమా ఆచ్ఛాదనతో కవరు(అభినంద పూర్వకంగా / ధరతో) అందజేయబడవచ్చును. , దీనికి ప్రాతిపదక కార్డు రకం. బీమా ఆచ్ఛాదనలలో కూడి ఉండగలవి – కార్డ్ లయబిలిటి, కొనుగోలు సంరక్షణ, వ్యక్తిగత ప్రమాద మరణ బీమా, విమాన ప్రమాద బీమా, కార్డ్ సంరక్షణ బీమా, మొబైల్ సంరక్షణ బీమా, ఆన్‌లైన్ మోసం సంరక్షణ బీమా మొదలయినవి. బీమా ఆచ్ఛాదన ప్రయోజనాన్ని క్లెయిము చేయడానికి నిర్దిష్టంగా వర్తించే నియమనిబంధనలను అనువర్తన చేసిన తరవాత మాత్రమే బీమా ప్రయోజనాలను క్లెయిము చేయడానికి ఖాతాదారులకు అర్హత కలుగుతుంది. ఖాతాదారుడు కలిగి ఉన్న కార్డు రకం, ఖాతా మొదలయినవాటిని బట్టి బీమా మొత్తం డబ్బు వేరేవేరేగా ఉంటుంది. తన విచక్షణ ప్రకారం సమయసమయానికి నియమనిబంధనలను మార్చే హక్కును బ్యాంకు అరక్షణ చేసుకున్నది. ఈ నియమనిబంధనలు బ్యాంక్ వెబ్‌సైట్ పైన క్లెయిమ్ మరియు డాక్యుమెంటేషన్ ప్రక్రియతో పాటుగా అందుబాటులో ఉన్నాయి. వ్యక్తిగత ప్రమాద మరణం, విమాన ప్రమాద బీమా మొదలయినటువంటి నామినీ వివరాలు అవసరమయినటువంటి క్లెయిము విషయంలో, డెబిట్ కార్డుకు లింక్ చేయబడిన కరెంట్ లేదా సేవింగ్స్ ఖాతా పైన లభ్యమయ్యే ఇండివిడ్యువల్ క్లైంట్ యొక్క నామినీ వివరాలు మాత్రమే బీమా ప్రయోజనాలను క్లెయిము చేసే ఉద్దేశ్యానికి ఉపయోగించబడతాయి. సేవింగ్స్ లేదా కరంట్ ఖాతాలతో నామినీ వివరాలు అందుబాటులో లేకుంటే, కంపెనీ ద్వారా అవసరమయినటువంటి డాక్యుమెంటేషన్ మరియు డ్యూ ప్రాసెస్ ద్వారా నిర్ధారించవబడినట్లుగా ఇండివిడ్యువల్ క్లైంట్ యొక్క చట్టపరమైన హక్కుదారులు క్లెయిమును చేయవచ్చును. ఫర్మ్, కంపెనీలు మొదలయినటువంటి నాన్–ఇండివిడ్యువల్ కాసా క్లైంట్ల కొరకు, నామినీ వివరాలు లభ్యం కానటువంటి వాటి విషయంలో, నామినీ వివరాలు అవసరమయిన డెబిట్ కార్డు పైన బీమా ఆచ్ఛాదన వర్తించదు. ప్రతి స్టేట్‌మెంటులో ఇతర సమాచారంతో పాటుగా బీమా లభ్యత చేర్చబడుతుంది. బీమా ఆచ్ఛాదన, బీమా ఆచ్ఛాదనకు సంబంధించిన క్లెయిములను వ్యవహరించే బీమా కంపెని పేరు / చిరునామా మరియు టెలిఫోను వంబరు కూడా సమాచారంలో చేర్చబడుతుంది.

- ఏడ్ ఆన్ కార్డ్స్

  పథకపు విశేషతలపై ఆధారపడి, ప్రస్తుతం ఉన్న సేవింగ్స్ ఖాతా కొరకు ఏడ్ ఆన్ డెబిట్ కార్డ్ / చిప్ డెబిట్ కార్డులను పొందడానికి ఖాతాదారులు అర్హులవుతారు. ఈ ఏడ్–ఆన్ కార్డుల వాడుక ఖాతాదారుని ఏకైక ఉత్తరదాయిత్వం మరియు బాధ్యత మరియు ఒక అభిమతంగా మాత్రమే బ్యాంకు ఈ వెసులుబాటును కల్పిస్తుంది.

  i) సమాచారాన్ని పంచుకోవడం / వెల్లడి చేయడం

  బ్యాంక్ డెబిట్ కార్డును అంగకరించడం మరియు ఉపయోగించడం ద్వారా, బ్యాంకుతో అందుబాటులో ఉన్న ఖాతాదారుని ఖాతా వ్యక్తిగత సమాచారం లావాదేవీకి సంబంధించిన సమాచారాన్ని పంచుకునే వెల్లడిచేసే హక్కుకు ఖాతాదారుడు ఇస్తున్నారు, ఈ సమాచారాన్ని అలాంటి సమాచారాన్ని పొందే హక్కు కలిగిన అస్థిత్వానికి (ఎంటైటి) అందజేయబడవచ్చును, వీరిలో కూడి ఉన్నవి కాని వీటికే పరిమితం కానివి ఈ క్రింద సూచించబడ్డాయి:

1. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఇంటర్నేషనల్ ఫైనెన్షియల్ సర్వీస్ సెంటర్ (ఐఎఫ్ఎస్‌సి)
2. భారతదేశ ప్రభుత్వం, వారి అధీకృత ప్రతినిధి సంస్థ ద్వారా
3. న్యాయస్థానాలు/ పరిశోధన ఏజెన్సీలు
4. సెక్యూరిటీస్ ఎక్స్‌ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి)
5. స్టాక్ ఎక్స్‌ఛేంజ్ యొక్క అధీకృత ప్రతినిధులు
6. ఆడిటర్లు, ప్రొఫెషనల్ అడ్వైజర్స్
7. సర్వీసులు పథకాలపై న్యాయసంబంధమైన ఒప్పందాలను బ్యాంకు ఏర్పాటుచేసుకున్న తృతీయ పక్షపు సర్వీసు ప్రొవైడర్లు మరియు సమాచారాన్ని పొందే అవసరం ఉన్న వారు
8. అలాంటి సమాచారానికి అర్హత కలిగిన మరే ఇతర న్యాయపరమైన అస్థిత్వం/ అధీకృత వ్యక్తి
9. సిబిల్‌తో సహా కాని దీనికే పరిమితం కాకుండా, క్రెడిట్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో

ఖాతాదారుని గురించి లేదా అతని ఖాతాలు / ఆర్థిక పరిస్థితి గురించిన మరే ఇతర సమాచారాన్ని, బ్యాంకుకు అందుబాటులో ఉన్న బ్యాంకు సరైనవని భావించినా ఆధారాలు ఏవైనా, వేరే విధంగా పొందే హక్కును బ్యాంకు రిజర్వు చేసుకున్నది.

సర్వీసు మరియు ప్రోత్సాహకర కార్యకలాపాల కొరకు ఖాతాదారుని సంప్రదించగల సమాచారాన్ని బ్యాంకు ఉపయోగిస్తుంది. దీని కొరకు ఈ ఖాతాదారుని సమాచారాన్ని బ్యాంకు గ్రూపు కంపెనీ (లు) లేదా మరే ఇతర తృతీయ పక్షపు భాగస్వాములు / సర్వీసు ప్రొవైడర్లు / బ్యాంకు ఏజెంట్లతో బ్యాంకు పంచుకోవచ్చును. ఖాతాను తెరిచే సమయంలో ఈ విషయంపై ఖాతాదారుని నుండి స్పష్టమైన సమ్మతిని బ్యాంకు తీసుకుంటుంది.

**జె) లావాదేవి వైఫల్యం/ (రివర్సల్) వెనక్కి తిరిగి చెల్లించడం**

విజయవంతం కాని /విఫలమయిన లావాదేవీలను వెనక్కి తిరిగి చెల్లించడానికి సమయ వ్యవధి మరియు నిర్దిష్టమైన సమయాన్ని నెరవేర్చడానికి చెల్లించవలసిన పరిహారం ఈ క్రింది విధంగా ఉంటుంది:

| | సంఘటన వివరాలు | ఆటో రివర్సల్ మరియు పరిహారపు పరిధి | |
|---|---|---|---|
| | | ఆటో రివర్సల్‌కు సమయ పరిధి | చెల్లించబడే పరిహారం |
| | | | |
| మైక్రో ఏటిఏమ్‌లతో సహా ఆటోమేటెడ్ టెల్లర్ మిషనులు (ఏటిఏమ్‌లు) | | | |
| ఎ. | ఖాతాదారుని ఖాతా డెబిట్ చేయబడింది, కాని నగదు ఇవ్వలేదు | విఫలమయిన లావాదేవి సక్రియాత్మకమైన రివర్సల్ గరిష్ఠంగా టి+5 పని దినాల లోపల. | టి+5 పని దినాలను మించితే రోజుకు రూ. 100 / ఖాతాదారునికి క్రెడిట్ చేయబడుతుంది. |
| కార్డ్ లావాదేవి | | | |
| బి. | ఫాయింట్ ఆఫ్ సేల్ (పిఓఎస్), పిఓఎస్ వద్ద నగదుతో సహా. ఖాతా డెబిట్ చేయబడింది కాని మర్చెంట్ ఉన్న చోట ధృవీకరణ రాలేదు అంటే ఛార్జి స్లిప్ ఉత్పాదితం చేయబడలేదు. | టి+5 పని దినాల లోపల ఆటో రివర్సల్ | టి+5 పని దినాలను మించితే రోజుకు రూ. 100 / |
| సి. | కార్డును ఇవ్వలేదు (సిఎన్‌పి) (ఇకామర్స్) ఖాతా డెబిట్ చేయబడినది, కాని మర్చెంట్ సిస్టము వద్ద ధృవీకరణ రాలేదు. | | |

**3. నియమనిబంధనలను సవరించడం:**

బ్యాంకు, తన ఏకైక విచక్షణ ప్రకారం ఈ డాక్యుమెంటు యొక్క నియమాలను వేటినైనా మార్చవచ్చును. ఛార్జింగ్‌కు లేదా దాని నియమాలకు సవరింపులు ఏవైనా ఖాతాదారునికి 30 రోజులు లేదా అంతకంటే ఎక్కువ సమయం ముందస్తుపు నోటీసు ఇచ్చిన తరువాతనే అమలు చేయడం జరుగుతుంది. అలాంటి మార్పులు గురించి ఖాతాదారునికి పలు రకాల వర్తమానాల మార్గంలో తెలియపరచబడుతుంది, దీనిలో కూడి ఉన్నవి , కాని వీటికే పరిమితం కానివి – నేరుగా పంపే మెయిలర్స్, ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ స్టేట్‌మెంట్లు, ఇ–మెయిలర్స్, మరియు ఎస్ఎమ్ఎస్‌లు. దీనికి అదనంగా సమయసమయానికి బ్యాంక్ వెబ్‌సైటులో ఇవి అప్‌డేట్ చేయబడతాయి.
30 రోజుల నోటీసు వ్యవధి తరువాత, నిర్దిష్టంగా తెలియజేయబడిన వ్యవధిలో అతను / ఆమె డబ్బులు తీసుకోకపోతే కార్డ్‌హోల్డర్ నియమాలను అంగకరించినట్లుగా భావించబడుతుంది.

**4. అజమాయిషీ చేసే చట్టపరమైన మరియు న్యాయపరమైన పరిధి**

నియమనిబంధనలు, లేదా బ్యాంకుతో ఉంచిన ఖాతాలతో వ్యవహరించడం లేదా ఖాతాదారులకు బ్యాంకు అందజేసే సేవలు భారతీయ రిపబ్లిక్ యొక్క చట్టం ద్వారా అజమాయిషీ చేయబడతాయి. వివాదాలు / దావాలు / సమస్యలు ఏవైనా ఉంటే వాటిని ముంబాయి న్యాయ పరిధిలోని న్యాయస్థానాలు / ట్రిబ్యూనళ్లకు తీసుకుని రావాలి. ఖాతాదారుడు ఎవరికైనా విరుద్ధంగా న్యాయపరమైన కార్యకలాపాలను కోర్టులు/ ట్రిబ్యూనళ్ళు/ అధికారవర్గం వద్ద ప్రారంభించే హక్కును బ్యాంకు రిజర్వు చేసుకున్నది, దీనికి ఖాతాదారుడు ఇందుమూలంగా ఆ న్యాయపరిధికి అంగకరిస్తున్నారు.

ఈ నియమనిబంధనల నిబంధన ఏదైనా చట్టపరంగా అంగకారయోగ్యం కాకపోతే / అమలుపరచబడలేనిది అయితే / నిషేధింపబడినదయితే, అలాంటి అమలుపరచబడలేకపోవడం అదే నిబంధనకు వర్తిస్తుంది మరియు నియమనిబంధనల మిగిలిన నిబంధలను చెల్లకుండా చేయదు.